
సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 136 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | గురువారం, 25 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4



## అన్నపూర్ణ దేవిగా..

జనగామ పట్టణంలోని అమ్మబావి ఉప్పలమ్మ సహిత శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం అమ్మవారు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు.



## మన పథకాలు

# దేశానికే ఆదర్శం

- 15 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉండి ఏం చేశాడు..
- ఓ సారి ఆత్మపరిశీలన చేసుకోవాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన 46 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ. 46,05,336 విలువగల చెక్కులు, 32 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ. 12,51,000 విలువగల చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం కన్నాయిపల్లి గ్రామం నుంచి లోనే శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలకు కడియం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ.. 15 ఏళ్ళు అధికార పార్టీలో ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏం చేశారో ఆత్మవిమర్శ చేసుకోవాలి.. తినుడు, తాగుడు, చిల్లర పనులు, అవినీతి, అక్రమాలతో నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారని తాటికొండ రాజయ్యపై విమర్శలు విసిరారు. నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలబడి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, తహసీల్దార్, ఎంపీడీవో, ఏవో, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## కేసుల ఛేదనలో

# ముందుండాలి

- సీపీ సన్ ప్రీత్ సింగ్
- వరంగల్ ఏసీపీ ఆఫీస్‌లో వార్షిక తనిఖీలు

2 లో



wanted

విలేకరులు కావలెను

మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way




# జనగామలో మార్షల్ ఆర్ట్స్ పోటీలు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మార్షల్ ఆర్ట్స్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఫౌండేషన్ అధ్యక్షుడు మంగళంపల్లి రాజు నేతృత్వంలో నిర్వహించిన ఈ పోటీలను జనగామ జిల్లా ఆర్టీఏ మెంబర్ అభి గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 150 మంది క్రీడాకారులు కరాటే, కుంగ్ ఫూ, బాక్సింగ్, తైక్వాండో విభాగాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభి గౌడ్ మాట్లాడుతూ... జనగామ జిల్లాలో యువత పెడదోవ పట్టకుండా ప్రభుత్వం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతోందన్నారు. సోషల్ వాయిస్ ఫౌండేషన్ క్రీడా పోటీల ద్వారా యువతను, విద్యార్థులను మంచి దిశగా నడిపిస్తోందన్నారు. తరువాత ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనే విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తారని, సోషల్ వాయిస్ ఫౌండేషన్ వంటి సంస్థలు ముందుకు రావడం ద్వారా యువత మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉంటారని అన్నారు. విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని, ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని సూచించారు. అనంతరం పోటీలలో విజేతలైన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యనిర్వాహక డైరెక్టర్ సముద్రాల దేవి ప్రసాద్, మాస్టర్లు సారయ్య, విక్రమ్, ఓరుగంటి సంతోష్, అబ్బాస్, వినోద్ తదితరులు పాల్గొన్నారు. సభ్యులు బిట్ల చిన్న, నల్ల వినోద్, వెంపటి అజయ్, తుంగ కౌశిక్, సాగరిక, రుద్ర, అనూష, లలనాశ్రీ, శ్రీచరణ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






# ఉపాధి కూలీల బిల్లులు ఇవ్వాలి

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(AIAWU) జిల్లా అధ్యక్షులు తాడూరు రవీందర్ డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ మదన్ వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ కార్మికుల పట్ల చవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. సుమారు నాలుగు నెలల నుంచి ఉపాధి హామీ కూలీలకు డబ్బులు పెండింగులో ఉండడం వలన ఉపాధి హామీ కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఉపాధి హామీని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే కూలీల డబ్బులు చెల్లించడం లేదని ఆయన ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు కూలీల ఉపాధి దెబ్బతీసే విధంగా నిర్ణయాలు ఉంటున్నాయని, కార్మిక వ్యతిరేక నిర్ణయాలు మానుకొని కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కనీసం బతకమ్మ దసరా పండగలకైనా ఉపాధి హామీ డబ్బులు వస్తాయని కార్మికులు ఎదురుచూస్తున్నారని అన్నారు. వెంటనే ఉపాధి హామీ కార్మికుల వేతనాలు చెల్లించాలని లేకుంటే కూలీలను ఏకం చేసి మండల ఆఫీసుల ముందు ధర్నాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఉలంపల్లి సాయిలు, కమిటీ సభ్యులు కనుగుల రాజు, ఉపాధి హామీ కూలీలు తాడూరి నర్సయ్య, ఒర్కుట్ మల్లయ్య, కనుకయ్య, కిష్టయ్య, తాడూరి బాలవ్వ, తాడూరి కిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డును సన్మానించిన వరంగల్ సీపీ

**హనుమకొండ, మన చౌరాస్తా :** సుధీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హోంగార్డ్ విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన హోం గార్డ్ రవికుమార్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్ లో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ నాగయ్య, ఆర్. ఐలు చంద్రశేఖర్, శ్రీధర్ పాల్గొన్నారు.





# వరంగల్ ఏసీపీ ఆఫీస్ తనిఖీ

**హనుమకొండ, మన చౌరాస్తా :** వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం వరంగల్ డివిజినల్ కార్యాలయంను తనిఖీ చేశారు. కార్యాలయానికి చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ఏఎస్పీ శుభం పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం కార్యాలయం పరిశీలించడంతో పాటు ఏసీపీ కార్యాలయంనాకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేయడం. తో పాటు ఏసీపి స్థాయిలో డివిజన్ పరిధిలో దర్యాప్తు చేపట్టిన కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నిందితుల అరెస్ట్, ఎస్. టి,ఎస్.ఎస్పీ కేసుల స్థితి గతులపై సీపీ ఏ. ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణ కోసం తీసుకుంటున్న చర్యలపై సీపీ అరా తీశారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా తో ఏసీపీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# ఏటీసీ భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి

## హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ, మన చౌరాస్తా :** ములుగు రోడ్డు లోని ఐటీఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి సదుపాయాలను సిద్ధం చేసి ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. బుధవారం ములుగు రోడ్డు లోని ఐటిఐ ప్రాంగణంలో పురోగతిలో ఉన్న ఏటీసీ భవనం నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా ఏటీసీకి వెళ్లేందుకు ఉన్న అంతర్గత రహదారిని పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతి, అప్రోచ్ రోడ్డు నిర్మాణం గురించి అధికారులను, నిర్మాణ పనులు చేస్తున్న గుత్తేదారుతో కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఏటీసీ కి సంబంధించిన అన్ని పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అప్రోచ్ రోడ్డును వారం రోజుల్లో పూర్తిచేయాలని గుత్తేదారును ఆదేశించారు. ఏటీసీ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంగా వరంగల్ బాలుర ఐటిఐ ప్రిన్సిపల్ ఎం.చందర్, హనుమకొండ ఐటిఐ ప్రిన్సిపల్ జి. సక్రు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు సిద్ధం కావాలి

- వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి




**వరంగల్, మన చౌరాస్తా :** వానాకాలం సీజన్‌లో రైతులు పండించిన వరిధాన్యం సేకరణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదనవు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతుల వద్ద ధాన్యం కొనుగోళ్లు చేస్తామన్నారు. ఖరీఫ్‌సీజన్‌ధాన్యం కొనుగోలు కేంద్రాలను అక్టోబర్ మొదటి వారంలో ప్రారంభించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా చూడాలని, ప్యాడీక్లీనర్, వేయింగ్, తేమ యంత్రాలు, అవసరమైన గన్ని సంచులు, టార్పాలిన్‌కవర్లు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓ.పి.ఎం.ఎస్‌లో నమోదు చేయాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు జరగకుండా, జాగ్రత్త పడాలన్నారు. శుభ్రపరచిన ధాన్యం కేంద్రాలకు తీసుకొచ్చేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను సజావు గా కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ, ఇంచార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, డీఎస్‌వో కిష్టయ్య, పౌర సంబంధాల జిల్లా మే నేజర్‌సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్‌అధికారి సురేఖ, జిల్లా కోఆపరేటివ్‌నీరజ, ఏ డి ఏ దామోదర రెడ్డి, ఐకెపి, సహకార శాఖల సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సదస్సులో భీమదేవరపల్లి కీర్తి

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ (NDDB) ఆధ్వర్యంలో ఈరోజు ముల్కనూర్ సహకార మహిళా డైరీలో రాష్ట్ర స్థాయి సెమినార్ ఘనంగా జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనేక పాల సహకార సంఘాలలో విశేష ప్రతిభను కనబరిచిన భీమదేవరపల్లి పాల సహకార సంఘంను రాష్ట్రంలోని ఉత్తమ పాల సహకార సంఘంగా ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు. సమావేశంలో అధికారులు మాట్లాడుతూ పాలు ఉత్పత్తి, నాణ్యత, సభ్యుల భాగస్వామ్యం, ఆర్థిక పారదర్శకత, రైతు కుటుంబాలకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు వంటి అంశాలను సమీక్షించి ఈ గుర్తింపు అందించామని తెలిపారు. ఈ గౌరవం భీమదేవరపల్లి గ్రామానికి ప్రత్యేక గుర్తింపుని తీసుకువచ్చిందని, సభ్యుల ఐక్యత, కృషి, సహకారం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగామని పాల సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా సంఘానికి తోడ్పడిన అందరి సభ్యులకు, రైతులకు, స్థానిక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థులు, పాల ఉత్పత్తిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ గుర్తింపు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఉత్పత్తి పెంపుతో పాటు నాణ్యతలో మరిన్ని మెరుగులు తీసుకువస్తామని సంఘం నాయకులు తెలిపారు.






## అమ్మవారి దయతో అందరూ సుభిక్షంగా ఉండాలి

- అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు గుప్త
- గాజుల అలంకారంలో దుర్గమ్మ
- అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన దుర్గామాత

**చేర్యాల, మన చౌరాస్తా :** అమ్మవారు అందరినీ చల్లగా చూడాలని, ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త దుర్గామాత అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. చేర్యాల అయ్యప్ప స్వామి ఆలయంలోని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి నవరాత్రులలో భాగంగా మూడవ రోజు భక్తులకు అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనమిచ్చారు. పూజలో పాల్గొన్న భక్తులు అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పంచామృతభిషేకలు నిర్వహించారు. అమ్మవారికి అలంకరణ కోసం మహిళలు గాజులను దండలుగా చేశారు. గాజుల అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన మహిళ భక్తులు పసుపు, కుంకుమ గాజులు సమర్పించి పూజించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం భక్తులు దంపతులతో పూజ కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం మహిళలు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టి మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు శబరి గిరీశ సేవ సమితి సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు.



### బతుకమ్మ వేడుకల్లో మంత్రి కొండా

జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో బుధవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, వరంగల్ ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి ముఖ్య అతిథులుగా పాల్గొని బతుకమ్మ ఆడాడారు.

- మన చౌరాస్తా, వరంగల్



## మీ భద్రత మా బాధ్యత..

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** ప్రజలు ఎలాంటి ఆపదలో ఉన్న పోలీసు శాఖకు సమాచారం ఇవ్వాలని, ప్రజల భద్రతనే పోలీస్ బాధ్యత అని బచ్చన్నపేట మండల ఇన్‌చార్జి ఎస్ఐ చెన్నకేశవులు అన్నారు. బుధవారం యువతకు ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, భవిష్యత్తులో అందరికీ ఆదర్శంగా ఉండే బాధ్యత నేటి యువతకే ఉన్నదని అన్నారు. ప్రజలు ప్రమాదకరమైన విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన నేరుగా పోలీస్ స్టేషన్ కానీ, డయల్ 100 కానీ ఫోన్ చేస్తే అందుబాటులో ఉండి న్యాయం చేస్తామని అన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా ప్రజలు అందరూ సేవలు వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది నర్సిరెడ్డి, నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## మల్లన్నను దర్శించుకున్న నిజామాబాద్ ఎమ్మెల్యే

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని నిజామాబాద్ ఎమ్మెల్యే సూర్యనారాయణ ధన్‌పాల్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లన్న దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# దేశంలో క్షీర విప్లవం 2.0 అమలు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** దేశంలో పాల ఉత్పత్తి, పంపిణీ, మార్కెట్ పోటీ సామర్థ్యాలను మరింత పెంపొందించేందుకు నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు (NDDB) క్షీర విప్లవం 2.0ను అమలు చేయనుంది. ఈ నూతన దశ కార్యక్రమం కోసం రూ.450 కోట్లు కేటాయించినట్లు ఎన్‌డీడీబీ సీనియర్ జనరల్ మేనేజర్ వి. శ్రీధర్ బుధవారం వెల్లడించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ స్వకృషి మహిళా పాల డెయిరీలో ఎన్‌డీడీబీ గోల్డెన్ జూబ్లీ వేడుకల సందర్భంగా జాతీయస్థాయి సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి నెఫ్కాబ్ చైర్మన్ కోడూరి రవీందర్, రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, ముల్కనూర్ సొసైటీ అధ్యక్షులు ఎ. ప్రవీణ్‌రెడ్డి, డెయిరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 1966లో అప్పటి ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి పిలుపు మేరకు క్షీర విప్లవ పితామహుడు వర్గీస్ కురియన్ రూపకల్పన చేసిన ప్రణాళికలతో ఎన్‌డీడీబీ ఆరంభమైందని, దాని ఫలితంగా భారత్ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పాల




ఉత్పత్తి దేశంగా ఎదిగిందని గుర్తుచేశారు. వజ్రోత్సవాల సందర్భంలో ప్రారంభిస్తున్న క్షీర విప్లవం 2.0 మరింత విస్తృతమైన ప్రణాళికతో ముందుకు వెళ్తోందని అన్నారు. వీ. శ్రీధర్ మాట్లాడుతూ రెండవ దశలో భాగంగా దేశవ్యాప్తంగా ప్రతి రాష్ట్రంలో ఇలాంటి సెమినార్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. సహకార సంఘాలను మరింత బలపరిచేలా, మార్కెట్లో పెరుగుతున్న ప్రైవేటు కంపెనీల పోటీని తట్టుకునేలా వ్యూహాలు రూపొందించినట్లు వెల్లడించారు. కొంతమంది డెయిరీ సంస్థల్లో ప్లాంట్లను ఆధునీకరించడం, ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా కోఆపరేటివ్ సొసైటీలను తీర్చిదిద్దడం కూడా ప్రణాళికలో భాగమని వివరించారు. కార్యక్రమంలో నల్గొండ, రంగారెడ్డి జిల్లాలతో పాటు నేషనల్ ఫెడరేషన్, స్వకృషి డెయిరీకి చెందిన 100 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం వారు ముల్కనూర్ డెయిరీ ప్లాంట్‌ను సందర్శించి ఉత్పత్తి, ప్రాసెసింగ్ విధానాలను పరిశీలించారు. అంతేకాకుండా, పాల ఉత్పత్తి రైతులకు ఆర్థిక స్థిరత్వం కల్పించే దిశగా ఎన్‌డీడీబీ కొత్త పథకాలను ప్రవేశపెట్టనుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీడీబీ రీజినల్ హెడ్ రోమి జాక్సన్, డిసివో సంజీవ్‌రావు, జీఎం వై. భాస్కర్ రెడ్డి, రెండు జిల్లాల వెటర్నరీ అధికారులు, సహకార సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అన్నపూర్ణ దేవిగా బాలాజీ నగర్ ఎల్లమ్మ తల్లి..

**జనగామ, మన చౌరాస్తా :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జనగామ పట్టణంలోని బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బుధవారం నాలుగవ రోజు అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. నవరాత్రి సందర్భంగా అమ్మవారిని ఆలయాల్లో రోజుకో రూపంలో ప్రత్యేకంగా అలంకరిస్తున్నారు. అన్నివేళలా తమకు రక్షణగా ఉంటూ తమ కోరుకున్నవన్నీ తీర్చేటట్టు దీవించి తల్లి అని వేడుకున్నారు. పూజా కార్యక్రమాలు ఆలయ పూజారి మారుపాక శ్యాం ప్రసాద్ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు లగిశెట్టి పద్మావతి, దూడల శోభారాణి, మాదారపు కల్పన, మోటె రేణుక, ఆలేటి పద్మ, సంబోజు జ్యోతి, బండోజు సరళ, రేణుక పాల్గొన్నారు.

## జాగృతి పోలీసు కళాబృందం సేవలు భేష్

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** వరంగల్ నగర పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గారి ఆదేశాల మేరకు జాగృతి పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో వంగర పోలీసు స్టేషన్ పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం సాయంత్రం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యువత గంజాయి, మత్తు పదార్థాల బారిన పడకూడదని, వాటిని అమ్మినా లేదా వాడినా వెంటనే 8712584473 నంబరుకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. అదేవిధంగా చదువు ప్రాధాన్యం, రహదారి ప్రమాదాల నివారణ, బాల్యవివాహాల హానికర ఫలితాలు, బాల కార్మికుల సమస్యలు, డయల్ -100, పర్యవేక్షణ కెమెరాల ప్రయోజనాలు, వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ వంటి అంశాలపై పాటల ద్వారా అవగాహన కల్పించారు. మూఢ నమ్మకాలపై మాయాజాల ప్రదర్శన చేయగా, సైబర్ నేరాలు, అక్రమ పందెం అనువర్తనాల దుష్ప్రభావాలపై నాటికను ప్రదర్శిస్తూ 1930 సైబర్ సహాయ నంబరు గురించి వివరించారు. కార్యక్రమానికి ఉప పోలీసు అధికారి రాజయ్య, సిబ్బంది, కళాబృందం ఇంచార్జి మహిళా ఉప పోలీసు అధికారి శ్రీమతి నాగమణి, సభ్యులు హెడ్ కానిస్టేబుళ్లు విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, కానిస్టేబుల్ పూల్ సింగ్, హోమ్ గార్డులు శ్రీనివాస్, విక్రమ్ రాజు, నారాయణ, చిరంజీవి తదితరులు హాజరయ్యారు.





## ఉజ్జయినిలో 'ఉదయం' బృందం

**జనగామ, మన చౌరాస్తా :** ఉదయం తెలుగు దినపత్రిక మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్ 5వ ప్రత్యేక సమావేశం మధ్యప్రదేశ్ లోని ప్రముఖ శైవక్షేత్రం ఉజ్జయినిలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యవర్గ సమావేశానికి ఉదయం మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి కృష్ణారెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ త్వరలో ఉదయం మిత్ర మండలి సభ్యులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఉదయం దినపత్రికలో పనిచేసినప్పుడు ఎదురైన సంఘటనలతో ఒక సావనీర్ తీయడానికి తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వివిధ వృత్తులలో పనిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మరియు వివిధ సంస్థల ద్వారా రాష్ట్రస్థాయిలో అవార్డులు పొందిన ఉదయం పూర్వ పాత్రికేయులు, ఉదయం మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కన్నా పరశురాములు, ఉదయం పూర్వా పాత్రికేయులు, కాజీపేట ఐటిఐ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర రావు, ఉజ్జయిని, ఓంకారేశ్వర జ్యోతిర్లింగాల సందర్శన తో పాటు, 5వ ప్రత్యేక సమావేశానికి సకల ఏర్పాట్లు చేసిన ఉదయం దిన పత్రిక పూర్వ సిబ్బంది సర్దార్ ఓంకార్ సింగ్, సంసార్ సింగ్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ ప్రత్యేక సమావేశంలో ఉదయం మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి అచ్యుత రఘునాథ్, సహాయ కార్యదర్శి ముల్లంగి మోహన్ రెడ్డి, ఈ.సి మెంబర్ అవారి వెంకటేశ్వర శర్మ, సభ్యులు రామ్మూర్తి, రవీందర్ రావు, శ్రీధర్, సదానందం, లక్ష్మణ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.